సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 21 । మే । 2023



45.201 టీఎంసీలు

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 45.201 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పెన్నార్ డెల్టాకు 3,200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.62,180
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,584
3శాతం జీఎస్టీతో	రూ.5,751
సవర (8గ్రా)	రూ.46,008

వాతావరణం

గరిష్టం/కనిష్టం 40.1 /29.5

శనివారం గాలిలో తేమ 66 శాతం ఉంది. ఆదివారం అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని, వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

నుడా, పుడా చైర్మన్ల భేటీ



నెల్లూరు(బారకాసు): పల్నాడు పట్టణాభివృద్ధి సంస్థ(పుడా) చైర్మన్ మిట్టపల్లి రమేష్ నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌ను శనివారం మినీబైపాస్ రోడ్డులోని నుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ద్వారకానాథ్‌కు పుడా చైర్మన్ రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

- హాజరైన 220 మంది



కౌన్సెలింగ్‌ను పర్యవేక్షిస్తున్న డీఈఓ

నెల్లూరు(టౌన్): జిల్లాలోని హైస్కూల్ ప్లస్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న 220 మంది కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. శనివారం నెల్లూరులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారులు డీఈఓ గంగాభవాని ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లాలోని హైస్కూల్స్ ప్లస్‌లలో మొత్తం 148 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కౌన్సెలింగ్‌లో అర్హతను ప్రామాణికంగా తీసుకుని సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను నియమించనున్నారు.

రూ.2 వేల నోటు.. సెప్టెంబర్ 30 వరకు చెల్లుబాటు

- లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రదీప్‌కుమార్

నెల్లూరు(సెంట్రల్): రూ.2 వేల నోట్లను సెప్టెంబర్ 30వ తేదీ వరకు చెల్లుబాటు చేసుకోవచ్చని లీడ్ బ్యాంక్ మేనేజర్(ఎల్‌డీఎం) ప్రదీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని షాపులతోపాటు, పెట్రోల్ బంకులు, ఇతర అన్ని వ్యాపార లావాదేవీల్లో గడువు లోపల రూ.2 వేల నోటు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు రూ.2 వేల నోట్లను ఈ ఏడాది సెప్టెంబర్ 30 లోపు బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోవచ్చని లేదా మార్చుకోవచ్చని తెలిపారు. నోట్ల మార్పిడి లేదా డిపాజిట్‌కు ఎలాంటి అపరాధ రుసుము లేదని తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరిట మోసం

- రూ.4 లక్షలు కాజేసిన వైనం

నెల్లూరు(క్రైమ్): ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని ఓ నిరుద్యోగిని నమ్మించి అతని వద్ద నుంచి రూ.4 లక్షలు కాజేసిన ఓ వ్యక్తిపై వేదాయపాళెం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. మూలాపేటకు చెందిన ఆనంద గజపతిరాజు ఎంసీఏ చదివి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఆయనకు చంద్రమౌళినగర్‌లోని ఎస్ఆర్‌కే జాబ్ ప్లేస్‌మెంట్ నిర్వాహకుడు శివరామకృష్ణతో పరిచయమైంది. శివరామకృష్ణ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని ప్రోసెసింగ్ ఫీజు కింద రూ.5 లక్షలు ఖర్చవుతుందని గజపతిరాజుతో చెప్పాడు. వారి మధ్య రూ.4 లక్షలకు ఒప్పందం కుదిరింది. ఆ మొత్తాన్ని ఆయన శివరామకృష్ణకు ఇచ్చాడు. రోజులు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు శివరామకృష్ణను నిలదీశాడు. దీంతో శివరామకృష్ణ గతంలో మూసివేసిన బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన చెక్కును బాధితుడికి ఇచ్చాడు. బాధితుడు దానిని బ్యాంక్‌కు తీసుకెళ్లి చూపించగా అది చెల్లదని బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ మేరకు శనివారం బాధితుడు వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు.

మాది రైతు పక్షపాత ప్రభుత్వం

చుక్కల భూముల సమస్య పరిష్కారం చారిత్రాత్మకం

- ప్రభుత్వ కార్యక్రమాలకు నిబంధనల ప్రకారం ఇసుక సరఫరా
- అధికారులు ప్రొటోకాల్ పాటించాలి
- జెడ్పీ సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



జెడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, కలెక్టర్ హరినారాయణన్, జేసీ కూర్మనాథ్, జెడ్పీ సీఈఓ చిరంజీవి తదితరులు

నెల్లూరు(పొగతోట): తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేలాది మంది రైతులకు మేలు చేశారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా రాపూరు ఎంపీపీ చెన్ను బాలకృష్ణారెడ్డి మృతికి ఐదు నిమిషాలు మౌనం పాటించారు. కొత్తగా ఎంపికైన ఎమ్మెల్సీలు మేరిగ మురళి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను సన్మానించారు. అనంతరం హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్‌అండ్‌బీ తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి జెడ్పీ సమావేశానికి హాజరైన మేరిగ మురళి, పి.చంద్రశేఖర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చుక్కల భూముల సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రికి జెడ్పీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

రెండో పంటకు సాగునీరు

వరుసగా నాలుగేళ్లపాటు రెండో పంటకు సాగునీరు విడుదల చేశామని, గతంలో మొదటి పంటకు నీటి కోసమే జెడ్పీ సర్వసభ్య సమావేశంలో పోరాటాలు జరిగాయని మంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వం రైతులకు ట్రాక్టర్ల కొనుగోలులో కంపెనీ రూ.5 లక్షలకు వాహనం విక్రయిస్తే ప్రభుత్వం రైతుల నుంచి రూ.6 లక్షలు వసూలు చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులే ఏ ట్రాక్టర్ అవసరమో.. ఏ కంపెనీ వద్ద కొనుగోలు చేయాలో.. వారే నిర్ణయించుకుని కొనుగోలు చేస్తే నగదు వారికి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ట్రాక్టర్ల మంజూరుకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని, రానున్న రోజుల్లో రైతులకు డ్రోన్లు, స్ప్రేయర్లు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు.

నిబంధనలు పాటించాలి

ప్రొటోకాల్ విషయంలో అధికారులు నిబంధనలు పాటించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఇసుక సరఫరా విషయంలో సెబ్ అధికారులు నిబంధనలు పాటించాలన్నారు. ఇళ్ల స్థలాల బిల్లుల చెల్లింపులు, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విషయాల్లో జాప్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థికంగా అభివృద్ధి, రాజకీయ అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ముఖ్యమంత్రికి జెడ్పీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గృహ నిర్మాణాల విషయంలో జిల్లాను రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిపినందుకు జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు. కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు నిబంధనల ప్రకారం ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో మైనింగ్ అధికారులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని, సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు అనుమతి ఇచ్చిన తర్వాతే నిర్మాణాలు ప్రారంభించాలని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తే ఎలా అంటూ డీఎంహెచ్‌ఓని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలులో అందరి సహాయ సహకారాలతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జేసీ రోణంకి కూర్మనాథ్, తిరుపతి డీఆర్‌ఓ శ్రీనివాసులు, జెడ్పీ సీఈఓ చిరంజీవి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వివిధ మండలాల జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించలేదు

సైదాపురం మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీఓ 30 నిమిషాల పాటు తనను నిలబెట్టి కూర్చోడానికి సీటు లేదంటూ ఇబ్బంది పెట్టారని, ఎంపీడీఓను ప్రశ్నిస్తే వేదిక పైన మీకు సీటు లేదు.. కింద కూర్చోమని తెలిపారని జెడ్పీటీసీ సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించని ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యులందరూ తీర్మానం చేశారు.

స్వర్ణముఖికి 3 టీఎంసీలు ఇవ్వాలి



స్వర్ణముఖికి 3 టీఎంసీల నీటిని విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి. సైదాపురం జెడ్పీటీసీ సభ్యుడికి జరిగిన అన్యాయంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.
– వరప్రసాద్‌రావు, గూడూరు ఎమ్మెల్యే

కొండవాగుపై ప్రాజెక్ట్ నిర్మించాలి



రాపూరు ప్రాంతంలో ఏటా రెండు మూడు నెలలపాటు కొండవాగు ప్రవహిస్తుంది. ఆ నీటితో 20చెరువులను నింపవచ్చు. కొండవాగు నీరు వృథా కాకుండా అధికారులు ప్రణాళికలు తయారు చేసి ప్రాజెక్ట్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. పెంచలకోనలో వర్షాలకు కాలిపోయిన 13 ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయాలి.
– మేరిగ మురళి, ఎమ్మెల్సీ

మినీ వర్సిటీలుగా ప్రభుత్వ పాఠశాలలు



గతంలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రస్తుతం ఉన్న పాఠశాలలకు వ్యత్యాసం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలను మినీ యూనివర్సిటీలుగా తీర్చిదిద్దడం జరిగింది. ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలి.
– పి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ

అధికారులపై చర్యలు తీసుకోండి



పడమటి కంభంపాడు ఇసుక రీచ్ నుంచి కలువాయి మండల పరిధిలోకి వచ్చి ఇసుక తవ్వుతున్నారు. దీని వలన పెన్నా పరీవాహక ప్రాంతాల గ్రామాల ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి అక్రమంగా ఇసుక తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.
– అనిల్‌కుమార్‌రెడ్డి, కలువాయి జెడ్పీటీసీ

ఇసుక మేటలను తొలగించండి



రెండేళ్ల క్రితం వచ్చిన భారీ వర్షాలకు అనంతసాగరం మండలంలోని రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేసింది. పొలాల్లో గుట్టలుగా పేరుకుపోయిన ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలగిస్తుంటే అధికారులు అడ్డుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులు రైతులకు న్యాయం చేయాలి.
– వెంకటసుబ్బారెడ్డి, అనంతసాగరం జెడ్పీటీసీ

పాలిసెట్‌లో బాలికలదే హవా

- జిల్లాలో 88.04 శాతం ఉత్తీర్ణత
- జిల్లాకు 71, 133, 374 ర్యాంకులు

నెల్లూరు(టౌన్): పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన పాలిసెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. విజయవాడలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ ఫలితాలను విడుదల చేశారు. పాలిసెట్ పరీక్షను ఈ నెల 10న జిల్లాలోని 11 సెంటర్లలో నిర్వహించారు. ఈ పరీక్షకు 3,389 మంది బాలురు, 2,980 మంది బాలికలు కలిపి మొత్తం 6,369 మంది హాజరయ్యారు. పాలిసెట్ ఫలితాల్లో జిల్లాలో మొత్తం 88.04 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలురు 86.20 శాతం, బాలికలు 91.52 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా ఈ ఫలితాల్లో కావలికి చెందిన వాసిపల్లి సాత్వికరెడ్డి రాష్ట్రస్థాయిలో 71వ ర్యాంక్ సాధించింది. అలాగే నెల్లూరులోని సరస్వతినగర్‌కు చెందిన పూర్విక 113వ ర్యాంక్, కావలి శాంతినగర్‌కు చెందిన కొండా రామచరణ్ 374వ ర్యాంక్ సాధించారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పనిచేయాలని ఉంది



వి.సాత్వికరెడ్డి

పాలిసెట్‌లో 71వ ర్యాంక్ సాధించిన కావలి పాతూరుకు చెందిన వి.సాత్వికరెడ్డి తండ్రి హరనాథ్‌రెడ్డి, తల్లి సునీత ప్రైవేట్ ఉపాధ్యాయులు. పాలిటెక్నిక్ కోర్సు శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో చదవుతానని, అనంతరం ఈసెట్ రాసి బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేయాలని ఉందని సాత్వికరెడ్డి తెలిపింది.

శాస్త్రోక్తంగా ధ్వజావరోహణ



ధ్వజావరోహణ చేస్తున్న అర్చకులు



అలకలతోపులో స్వామి, అమ్మవార్లు

- మల్లికార్జునస్వామికి ఏకాంత సేవ

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన శ్రీమల్లికార్జునస్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం ఎదుట ఉన్న ధ్వజస్తంభానికి ఉత్సవాల ప్రారంభ సందర్భంగా కట్టిన కొడిగుడ్డను తొలగించారు. తదుపరి స్వామి, అమ్మవార్లకు అలకలతోపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

అశ్వవాహనంపై మల్లికార్జునుడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి శనివారం రాత్రి అశ్వవాహనసేవ నిర్వహించారు. మల్లికార్జునస్వామిని అశ్వవాహనంపై కొలువుదీర్చి ప్రత్యేకంగా అలంకరించి వాహనంపై ఆశీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మల్లికార్జునస్వామికి ఏకాంతసేవ నిర్వహించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి కొండా మల్లికార్జున్‌రెడ్డి, శ్రీశైలం కృష్ణమూర్తిశర్మ–హైమావతి, చిక్కుడు వెంకటకృష్ణానందబాబు జ్ఞాపకార్థం వెంకటకామేశ్వరప్రసాద్, దుద్దుకూరు పురుషోత్తం జ్ఞాపకార్థం స్పెసిఫిక్ ఎండోమెంట్ దర్శి సుబ్బారావు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

28న రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్



మాట్లాడుతున్న కరాటే మాస్టర్ వెంకటరమణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): దేవ్‌గొజూర్యు కరాటే డో ఇంటర్నేషనల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28న నెల్లూరులో 8వ రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కరాటే మాస్టర్ షిహన్ ఎస్.వెంకటరమణ తెలిపారు. మినీబైపాస్‌రోడ్డులోని ఆ సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రస్థాయి పోటీలను ప్రముఖ నటుడు సుమన్, విశ్రాంత ఐజీ పట్టపు రవి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. కరాటే క్రీడాకారులు పోటీల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కరాటే మాస్టర్లు టీ వసంతకుమార్, టీ ప్రదీప్‌కుమార్, ఎన్సీహెచ్ శార్వాణి పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్ ప్రవేశాలు

- వచ్చే నెల 7వ తేదీ దరఖాస్తుకు ఆఖరు

నెల్లూరు(టౌన్): జిల్లాలోని 11 ఆదర్శ పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం వచ్చే నెల 7వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ గంగాభవాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు రుసుము ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.150 అని తెలిపారు. వివరాలకు https// apms. apcfss. in వెబ్‌సైట్‌ను చూడవచ్చని తెలిపారు.

పొగాకు కొనుగోళ్లు @ రూ.100 కోట్లు



ఆత్మకూరురూరల్: డీసీపల్లి వేలం కేంద్రానికి వచ్చిన పొగాకు బేళ్లు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారానికి రూ.100 కోట్ల పొగాకు కొనుగోళ్లు పూర్తయ్యాయని వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు. గుండెమడగల క్లస్టర్‌కు చెందిన రైతులు 732 బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, 17 బేళ్లను వేలంలో తిరస్కరించినట్లు తెలిపారు. ఈ సీజన్‌లో మొత్తం 41,614 బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా, 39,192 బేళ్లను రైతుల వద్ద వేలంలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. 17 కంపెనీల బయ్యర్లు రూ.99.89 కోట్ల పైచిలుకు ధరతో, రైతుల వద్ద 50,82,182 కిలోల పొగాకును కొనుగోలు చేశారన్నారు. కిలో పొగాకుకు అత్యధిక ధర రూ.201, అత్యల్ప ధర రూ.174 నమోదైందని తెలిపారు.

కలిగిరిలో 375 పొగాకు బేళ్ల కొనుగోలు

కలిగిరి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం 375 పొగాకు బేళ్లను కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి మహేష్‌కుమార్ తెలిపారు. జనరల్ క్లస్టర్‌కు చెందిన రైతులు 420 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా 375 బేళ్లు కొనుగోలు చేయగా, 45 బేళ్లను తిరస్కరించినట్లు తెలిపారు. కిలో పొగాకుకు గరిష్టంగా రూ.200, కనిష్టంగా రూ.184, సగటున రూ.199.75 ధర లభించింది.

హైవేపై దోపిడీ దొంగల హల్‌చల్

- ఒకరిని పట్టుకున్న పోలీసులు
- మరో ఇద్దరు పరారీ
- నిందితుడి నుంచి లారీ, సిమెంట్, నగదు స్వాధీనం



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఎం.వెంకటరావు

కావలిరూరల్: జాతీయ రహదారిపై వెళ్తున్న లారీల్లో దోపిడీ చేస్తున్న ముత్తుకూరుకు చెందిన షేక్ ముస్తాఫాను శనివారం అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి లారీ, సిమెంట్, రూ.3 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ ఎం.వెంకటరమణ తెలిపారు. కావలి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా నరసింహగూడల గ్రామానికి చెందిన గొల్లపూడి రామోజీ సుమారు రెండేళ్లుగా కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఆ కంపెనీ లారీలకు డ్రైవర్‌గా వెళ్తుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం గుంటూరు జిల్లా మాచర్ల వద్ద ఉన్న కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి లోడ్ చేసుకుని రెండు లారీలు నెల్లూరుకు బయలుదేరాయి. మార్గమధ్యంలో కావలిరూరల్ మండలం గౌరవరం వద్దకు వచ్చే సరికి లారీ వెనుక నుంచి గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి లారీకి బైక్ అడ్డంగా పెట్టారు. లారీ క్యాబిన్‌లోకి వచ్చి కత్తి చూపించి డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. తన వద్ద ఏమీలేవని చెప్పినా వారి వద్ద ఉన్న కత్తితో రామోజీని గాయపరచి జేబులో ఉన్న రూ.3 వేల నగదును, లారీని, అందులో ఉన్న సిమెంట్ బస్తాలను తీసుకెళ్లారు. వెంటనే రెండో లారీ డ్రైవర్ అన్వర్‌కు ఈ విషయం తెలపడంతో 112కి ఫోన్ చేశాడు. స్పందించిన పోలీసులు అన్ని స్టేషన్ల పోలీసులను అప్రమత్తం చేసి లారీని వెంబడించి రాజుపాళెం వద్ద నిందితుడు షేక్ ముస్తాఫాను అరెస్ట్ చేశారు. అతని నుంచి లారీ, సిమెంట్, రూ.3 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. మిగిలిన ఇద్దరు దుండగులు పరారయ్యారని, త్వరలోనే వారిని అరెస్ట్ చేస్తామని తెలిపారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సీఐ గంగాధర్‌రావు

వెంకటాచలం: మండల పరిధిలోని చెముడుగుంట వద్ద గతేడాది జూలై 8వ తేదీన జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితుడిని వెంకటాచలం పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌లో సీఐ గంగాధర్‌రావు శనివారం వెల్లడించారు. గతేడాది జూలై 8వ తేదీ రాత్రి చెముడుగుంట పరిధిలో జాతీయ రహదారికి తూర్పు వైపున ఆటోలో గుర్తుతెలియని వ్యక్తిపై పెట్రోలు పోసి, నిప్పంటించిన ఘటన చోటుచేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా, మృతుడు వేదాయపాళెం ప్రాంతానికి చెందిన అక్కరపాక గణేష్ అలియాస్ చిన్నా(30)గా గుర్తించారు. అతనికి నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన ఎండోటి కృష్ణతో వివాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కృష్ణతోపాటు అతని స్నేహితుడు భవానీశంకర్ కలిసి గణేష్‌ను హత్య చేసేందుకు పథకం రచించారు. గతేడాది జూలై 8న మద్యం తాగుదామని గణేష్‌కు ఫోన్ చేశారు. చంద్రబాబునగర్ సమీపానికి తీసుకెళ్లి మద్యం తాగుతుండగా గణేష్‌తో కృష్ణ, భవానీశంకర్ గొడవపడ్డారు. ఈ క్రమంలో గణేష్‌ను తీవ్రంగా దాడి చేసి గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం అక్కడి నుంచి ఆటోలోనే చెముడుగుంట సమీపానికి తీసుకెళ్లి పెట్రోలు పోసి మృతుడి ఆనవాళ్లు కనిపించకుండా తగులబెట్టారు. ఈ కేసుకు సంబంధించి రెండో నిందితుడు భవానీశంకర్‌ను ఐదు నెలల క్రితం అరెస్ట్ చేసి కోర్టుకు పంపామని, ఎండోటి కృష్ణ తప్పించుకుని తిరుగుతుండడంతో అతని కదలికలపై నిఘా ఉంచి శనివారం అరెస్ట్ చేశామని సీఐ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేయడంతో కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో ఎస్సై అయ్యప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో తలారి మృతి

మనుబోలు: విద్యుత్ షాక్‌తో తలారి మృతిచెందిన ఘటన మండలంలోని గురివిందపూడి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తలారి వెడిచెర్ల సుబ్బయ్య(65)కు 3 ఎకరాల పొలం ఉంది. అందులో నారుమడి వేసి చుట్టూ పశువులు వెళ్లకుండా కంచె వేసి ఉన్నాడు. శనివారం నారుమడికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. ఇటీవల పొలం వద్ద కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా కంచెకి విద్యుత్ సరఫరా కావడంతో కంచెను తాకిన సుబ్బయ్య విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సుబ్బయ్య అంత్యక్రియలకు తహసీల్దార్ లక్ష్మీనారాయణ రూ.10 వేలు అందజేసి కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఆటోను ఢీకొన్న కారు

నెల్లూరు(క్రైమ్): ఆటోను కారు ఢీకొన్న ఘటనలో ఆటోడ్రైవర్‌తో పాటు ప్రయాణికులు గాయపడ్డారు. వివరాలు..అయ్యప్పగుడి నుంచి కరెంటాఫీసు వైపు వెళుతున్న కారు మితిమీరిన వేగంతో నిప్పోసెంటర్ వద్ద ముందు వెళుతున్న ఆటోను శనివారం ఢీకొంది. దీంతో ఆటోడ్రైవర్ వెంకటేశ్వర్లుతో పాటు అందులో ప్రయాణిస్తున్న కాంచన, లలితమ్మ గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. ఈ మేరకు బాధితులు సౌత్‌ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 143
లేయర్ (లైవ్)	: 98
బ్రాయిలర్ చికెన్	: 244
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 270
లేయర్ చికెన్	: 167

పొదలకూరు నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.50
సన్నవి	: రూ.22
పండ్లు	: రూ.15

బెట్టింగ్‌రాయుళ్ల అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఏడుగురిని నవాబుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు.. ఊడ్‌హౌస్‌సంఘంలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందన్న సమాచారం మేరకు శుక్రవారం రాత్రి నవాబుపేట ఇన్‌స్పెక్టర్ టి.వి.సుబ్బారావు, ఎస్సైలు తిరుపతయ్య, రెహమాన్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. బెట్టింగ్‌కు పాల్పడుతోన్న అదే ప్రాంతానికి చెందిన ఎం.విజయ్‌కుమార్, ఆర్.మధు, నజీర్‌తోటకు చెందిన ఎ.వెంకటసాయికుమార్, పి.రాంబాబు, సరస్వతినగర్‌కు చెందిన వై.సురేష్, రామచంద్రాపురానికి చెందిన ఎస్.బాబు, విడవలూరు మండలానికి చెందిన ఊటుకూరు శివకుమార్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.8 వేల నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

గాయపడిన గోవు తిరుపతికి తరలింపు



వరికుంటపాడు: మండలంలోని కనియంపాడు పెద్దచెరువు వద్ద మేత కోసం వెళ్లిన గోవు గుర్తుతెలియని వ్యక్తులు మూగజీవాలను వేటాడేందుకు పెట్టిన నాటుబాంబును కొరికి తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. శనివారం పశుసంవర్ధక, పోలీసు శాఖల అధికారులు గాయపడిన గోవును చికిత్సనిమిత్తం తిరుపతిలోని పశువైద్యశాలకు తరలించారు. నాటుబాంబు కొరకడంతో నోటిలోని ఎముకలు పూర్తిగా దెబ్బతినగా శస్త్రచికిత్స చేయాల్సిరావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పశువైద్య సంచార వాహనంలో ఎస్సై విజయ్‌శ్రీనివాస్ పర్యవేక్షణలో తిరుపతికి తరలించామని మండల పశువైద్యాధికారి ఎస్‌వీఎస్ రాఘవేంద్రశర్మ తెలిపారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

AUTO MOBILES

VEHICLE FOR SALE

■టాటా వింగర్ 14 సీటర్ స్కూలు వ్యాన్ అమ్మబడును. (మంచి కండీషన్‌లో ఉన్న స్కూల్ వ్యాన్ పసుపు). హరనాథపురం, నెల్లూరు. సెల్: 093988 66819. [N-785326]

EDUCATION

■డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్, BA, B.Com, B.Sc, BCA, BBA, Diploma, MBA, MCA, M.Com, M.Sc, MA, B.Tech, M.Tech, RIPS. చాకలివీధి, నెల్లూరు. 80080 10144. [NA-5151]

■10th, Inter,BA,B.Com,B.Sc,BBA, BCA, B.Lis,MA,M.Com,M.Sc,MCA,MBA, M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D, BNYS, BPT పూర్తి చేసుకోవచ్చు. ✆ 9030030125. [T-4298]

■ శ్రేష్ఠ ఉచిత విద్య ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్: మన SC విద్యార్థులకై అన్ని సబ్జెక్టులతో పాటు, 2022 పరీక్ష మోడల్ పేపర్ ఉన్న మెటీరియల్స్ కోసం సంప్ర॥ 96665 33737, 6305718267. [A-2491]

■పారామెడికల్: ఇంటర్, MLT, MPHW (F), Diploma in Medical Lab Technician, Diploma in Medical Imaging, Diploma in Anesthesia, Diploma in Cardiology Tech, Diploma in Opthalmic Assistant. అడ్మిషన్లు జరుగుచున్నవి. డా॥ టి. రామకృష్ణ. ✆ 98482 42880. [B-1165159]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4296]

HOME TUTION

■ఇంటర్, IIT, JEE (మ్యాథ్స్), 10th. అన్ని సబ్జెక్ట్స్ హోం ట్యూషన్ చెప్పబడును. నాకు లెక్చరర్‌గా 15 సం॥ల అనుభవం కలదు. సెల్: 70131 49852, 99634 81102. [NA-5538]

REAL ESTATE

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడు, పడారుపల్లి, కొండాయపాళెం, కల్లూరుపల్లి, బుజబుజనెల్లూరు పరిసర ప్రాంతాలలోని అన్ని లేఅవుట్ల నందు ప్లాట్లు కొనబడును. సెల్: 98494 89529. [NA-5565]

■నెల్లూరు – మైపాడు రోడ్డు జగదేవిపేట నందు 36 అం॥ల స్థలం అందులో 5 అం॥ కట్టుబడితో అమ్మబడును. మామిడి చెట్లు, కొబ్బరిచెట్లు కలవు. సెల్: 63004 37419. [NA-22096]

■కాకుపల్లిలో అం॥ 75వేలు, 6వ మైలు అం॥ 80వేలు, యనమలపాళెం, అల్లీపురం రోడ్ అం॥ 1లక్ష 25వేలు, ఇల్లు 75 లక్షలు, పద్మావతి గ్రీన్ సిటీ విల్లా 1 కోటి 15 లక్షలు. 90147 85919. [NA-10562]

■శ్రీనివాస కన్సల్టెన్సీ: వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మీ, మహావీర్, త్రివేణి, త్రివేణి, ప్రశాంతి,పార్థ,జనచైతన్య,అపోలో,ఆదిత్య, ద్వారకామయిలలోప్లాట్లు కొనబడును. 90004 34754. [NA-22097]

■సుబేదారుపేట ABM కాంపౌండ్ నందు 40 అం॥స్థలం రేటుకే ఇల్లు అమ్మబడును. నెల్లూరు టౌన్‌లో Rentకి వచ్చు షాపులు సేల్‌కు కలవు. వివరాలకు సంప్రదించండి: 98464 68298. [NA-22119]

■జర్నలిస్ట్ కాలనీ, ద్వారక, సప్తగిరి, ఇస్కాన్ సిటీ లేఔట్ నందు స్థలాలు అమ్మబడును. ఇండ్ల మధ్య స్థలాలు, బిల్డింగ్‌లు, పొలాలు, అమ్మ/కొనదలచిన. రెంట్‌కు ఇవ్వాలి/ కావాలి. సంప్ర: 99084 85939, 098842 64739. [N-785332]

■నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-22055]

FLAT FOR SALE

■Flat for sale, 860 Sft, 1st Floor Flat 1 RR Towers, Near Sravanthi School, NTR Nagar main Road, Nellore. Price : 17,77,000/-. Contact: 73827 46977. [N-785447]

■Newly Constructed 2BHK Flats For Sale in Iskon city Nellore, Ready to move Owner 8142961601 [WB-6339]

■మాగుంట లేఅవుట్ KKR Goutham School ప్రక్కన SRR Enclave Mini Apartment 2nd Floor 2 BHK East Face అమ్మకానికి కలదు. సెల్: 94902 89895. [N-785449]

■RTC వెనుక, అరవిందనగర్‌లో Spring nest అపార్ట్‌మెంట్‌లో 3 Bedroom Flats (1650 Sqft) అన్ని వసతులతో అమ్మకానికి కలవు. 90250 85283, 96770 10777. [NA-11437]

■మినీ బైపాస్ ఆత్మకూరు బస్టాండు సమీపంలో వెంకట్రామాపురంలో గల అపార్ట్‌మెంట్‌లో 6వ ఫ్లోర్‌లో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ఒక చ॥అ॥ 2,599 రూ. సెల్: 77804 73748. [NA-22003]

■నెల్లూరు, కొండాయపాళెం గేట్, రవీంద్రనగర్ 4వ వీధిలో చాముండేశ్వరి ప్యారడైజ్ ఫ్లాట్ నెం.508 లో 3 బెడ్‌రూమ్ (1560Sqft) ఫుల్ ఫర్నిష్డ్ అమ్మకం. సెల్: 91821 56962. [NA-2468]

■నెల్లూరు వెంకటరెడ్డి నగర్ కామాక్షమ్మ గుడి దగ్గర Lucky Enclave లో 1600 Sft 3 BHK, 1500 sft 2 BHK అపార్ట్‌మెంట్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 98664 99009. [NA-5611]

FOR SALE

■నెల్లూరు, మాగుంట లేఅవుట్, సెలబ్రేషన్స్ హోటల్ సెంటర్‌లో నెలకు రూ.60 వేలు బాడుగ వచ్చు కమర్షియల్ న్యూ బిల్డింగ్ రూ.85 లక్షలకు అమ్మబడును. 97038 26786, 93471 13459. [NA-10549]

■మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న డైరీ ఫామ్ మరియు ఎకరం పొలం అమ్మబడును. నెల్లూరు రూరల్, దొంతాలి. వివరాలకు సంప్రదించండి. 96766 63988, 95027 09099. [NA-5614]

HOUSE FOR SALE

■నెల్లూరు, హరనాథపురం, శ్రీ కృష్ణ అవెన్యూ లేఅవుట్‌లో DTCP అప్రూవ్ 33 అం॥ల స్థలంలో 1900 Sqft బిల్డింగ్‌లో 4 బెడ్‌రూం అన్ని వసతులతో అమ్మబడును. సెల్: 94456 20572. [NA-10552]

■నెల్లూరు, పొదలకూరు రోడ్డు నేతాజీనగర్ 8వ క్రాస్‌రోడ్‌లో 62 అంకణాల స్థలంలో 45 వేలు బాడుగ వచ్చు 6 ఇండ్లు, స్థలముతో సహా అమ్మకమునకు కలవు. సంప్ర: 9885112416 [G-7008]

LAND FOR SALE

■నెల్లూరు టౌన్ నుండి 17 కి.మీ. ఆమంచర్లకు దగ్గరగా మామిడి, నిమ్మ, మహాగని మొక్కలతో, 3బోర్లు, 3షెడ్లు, 3ప్రక్కల ఫెన్సింగ్, డ్రిప్ సిస్టమ్‌తో పూర్తిగా డెవలప్ చేసిన 20 ఎకరముల పొలం అమ్మబడును. 94417 86275. [N-785327]

PLOT FOR SALE

■Plot for sale Magunta Enlcalve (Balaji Steel) 50 ank 45/80 60 feet Road. Contact : 70970 96666. No Brokers pls. [NA-22123]

■సమ్మర్ ఆఫర్ : లోనుతో ప్లాటు. తర్వాత ఇంటికి లోను. కేవలం 50వేలు అడ్వాన్స్‌తో నెల్లూరులో ప్లాటు బుక్ చేసుకోండి. ఆఫర్‌లో 5 గ్రామ్స్ ఫ్రీ గోల్డ్ కాయిన్. సెల్: 79954 34866. [NA-22104]

■నెల్లూరు క్లబ్ (పొదలకూరు రోడ్డు) వెనుకవైపు ప్రశాంతి లేఅవుట్‌లో 66 అం॥ల ప్లాట్లు-3 మొత్తంగా/ విడివిడిగా కానీ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : 99638 66099. [NA-22057]

■నెల్లూరు నుండి కేవలం 11 కి.మీ. దూరంలో TP గూడూరులో NUDA అప్రూవల్ లేఅవుట్‌లో అతి తక్కువ ధరకే 30 అం॥ల ప్లాట్లు అమ్మబడును. Best ఇన్వెస్ట్‌మెంట్‌కు అనుకూలం.9963866099. [NA-22060]

■NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ 4 లక్షల నుండి 7 లక్షల వరకు తక్కువ ధరకు లభించును. వివరాలకు సంప్రదించండి. 99630 01803. [N-1189462]

■నెల్లూరు హరనాథపురం, నాగసాయి మందిరం దగ్గర 36 అంకణముల తూర్పు ఫేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. అంకణం ధర: 250000. వివరాలకు సంప్రదించండి.సెల్: 98495 58484. [NA-88]

■క్లోజింగ్ ఆఫర్ : DTCP అప్రూవ్డ్ లేఅవుట్ శ్రీనివాస గ్రీన్‌సిటీ పొదలకూరు నందు ప్లాట్లు అమ్మబడును. అంకణం కేవలం రూ.20,000/- మాత్రమే. 93475 56677, 99080 98799. [NA-22117]

■నెల్లూరు అయ్యప్ప గుడి దగ్గర అయ్యప్ప ట్రేడర్స్ లేఅవుట్‌లోని వెస్ట్ ఫేస్ ప్లాట్ నెం: 220, 45 అంకణముల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి: 94402 58944. [NA-22122]

■పోతిరెడ్డిపాళెం వారధి సెంటర్ సమీపంలో NUDA లేఅవుట్ నందు 25 అం॥ల ప్లాట్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 99088 79397. [NA-22073]

■బుచ్చి దగ్గర బాంబే మెయిన్ రోడ్డులో భవిష్యనిధి లేఅవుట్ నందు తూర్పు ఫేసింగ్ కలిగిన 36 అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్రదించండి. 99088 79397. [NA-22074]

■అల్లీపురం దగ్గరలో మన్విత్ గార్డెన్స్‌లో 240 అంకణముల DTCP అప్రూవ్ ప్లాటు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 80749 91321, 95420 31113. [NA-10551]

■బుచ్చిరెడ్డిపాళెం ధరణి అవెన్యూ New Layoutలో 30 Feets రోడ్స్, డ్రైనేజ్, కరెంట్‌తో 5,00,000 కే ప్లాట్స్ అమ్మబడును. వివరాలకు సంప్ర: 63006 92596, 80081 64175. [NA-10529]

■నెల్లూరుసిటీ, బుజబుజ నెల్లూరు రావూస్ దగ్గర ప్రశాంతి మరియు స్వర్ణగిరి లేఅవుట్ లలో ప్లాట్లు అమ్మబడును. MNR Lands. వివరాలకు సంప్రదించండి. 83098 85522. [NA-5150]

■గొలగముడి మెయిన్ రోడ్డుకి పడమర ఫేసింగ్ (45x58) కొలతలు కలిగిన కమర్షియల్ ఓపెన్ ప్లాట్ అమ్మబడును. అంకణం : 1.45 లక్షలు. సెల్: 99499 21853, 63037 34464. [NA-22099]

■నెల్లూరు నగరవనము (పొదలకూరు రోడ్డు)నకు 3 కి.మీ. చిన్మయ – రామచంద్ర మిషన్(మన్నవరపాడు)లకు దగ్గరలో అన్ని సౌకర్యములు గల ఫామ్ హౌస్ అం॥ 22వేలు. (చ.గజం2750/-) అమ్మబడును. 93928 20830, 94948 36988. [NA-75]

■కొత్తకాలువసెంటర్(రాధాకౌంటీ)నందు తూర్పు పడమర ప్లాట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, లైటింగ్, మంచినీటి పైపులైను, 40, 60 అడుగుల రోడ్లు, NUDA,RERAఅప్రూవ్‌తోకట్టుబడికిసిద్ధంగా ఉన్న ప్లాట్లు కలవు. 98498 78875, 95020 06881. [NA-10546]

■నెల్లూరు నగరంలో ప్రముఖ Real Estate Companyలో NUDA & RERA Approved Gated Community Layoutలో Premium Plots తక్కువ ధరలో అమ్మకానికి కలవు. Free Sight Visit సౌకర్యం కలదు. వివరాలకు సంప్రదించండి:9000731560, 9381881691. [NA-5608]

SHOP FOR SALE

■నెల్లూరు పెద్ద బజార్ నందు 10 అంకణముల షాపు అమ్మబడును. పాత 1 టౌన్ పోలీసు స్టేషన్ ఎదురు లైన్. వివరాలకు సంప్రదించండి సెల్: 88387 10428, 98842 01958. [NA-5157]

TO-LET

■ 2BHK Flats Available for Rental Luxury Flats near Dhanalakshmipuram, 2 BHK, Opp. KGK Function Hall, Viskasai College. Contact: Mohan Rao: 97033 00582. [NA-5564]

■ట్రంకు రోడ్డు దగ్గర 15 అం॥ స్థలంలో 1st, 2nd Floor మడత మంచాలకు లాడ్జికి అనుకూలైన బిల్డింగ్ కలదు. మరియు క్రింద Floor షాపులకు కలదు. సెల్: 92927 04171. [N-1231418]

■నెల్లూరు నవాబుపేట లింగ బలిజ వీధి మెయిన్ రోడ్ ఈస్ట్ ఫేసింగ్‌లో ప్రైవేటు పార్కింగ్ వసతితో నూతనంగా నిర్మించిన 12x24 సైజు షాపు బాడుగకు ఇవ్వబడును. సెల్: 80880 34749. [NA-59]

■బి.వి.నగర్, బ్యాంక్ కాలనీలో 1800 Sft కలిగిన రెండు 2 BHK ఇల్లులు మరియు 1 BHK ఇల్లు మొత్తంగా గానీ, విడివిడిగా కానీ బాడుగకు ఇవ్వబడును. సెల్: 70131 32741. [NA-22106]

■నెల్లూరు, హరనాథపురం, 5th లైన్ గ్రౌండ్‌ఫ్లోర్ 2 బెడ్‌రూం, కార్ పార్కింగ్ కలిగి, 1300 Sqft , 1st ఫ్లోర్ 2 బెడ్‌రూం 700 Sqft , బాడుగకు కానీ, లీజుకు కానీ ఇవ్వబడును. సెల్: 94456 20572. [NA-10553]

■నెల్లూరు టెక్కేమిట్ట 3వ వీధి Daar Assalam అపార్ట్‌మెంట్‌లో 2 BHK, 2 Toilets, కిచెన్, డైనింగ్ విశాలమైనహాలు,మార్బుల్ ఫ్లోరింగ్, గ్రౌండ్‌ఫ్లోర్, మంచి వాస్తు గల ఇల్లు అద్దెకు: 97041 04292. [NA-22058]

■ వేదాయపాలెం సెంటర్, GNT రోడ్, ఈస్ట్ ఫేసింగ్, షోరూం, హౌస్, షాప్స్, అద్దెకు ఇవ్వబడును. Ph: 9441961349 [HA-01513]

■డా॥ ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరా మనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కేమిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యా లయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 94407 41449, 93910 24035 [L-799369]

SERVICES

■బబ్లీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5143]

■మా వద్ద అన్ని రకాల కారులకు పెయింటింగ్, టింకరింగ్, పాలిష్, ఇంటీరియర్ వర్క్స్ చేయబడును. యస్.యస్.మల్టీ కార్స్, వేదాయ పాళెం. మునికుమార్: 95027 63634, 95506 66605. [NA-22114]

BUSINESS OFFER

■ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

GOLD FINANCE

■ వివిధ తాకట్టు సంస్థలు, బ్యాంకులు నుండి బంగారు నగలు విడిపించి అమ్మి రొక్కం ఇప్పించబడును. బంగారు నగలు హోల్‌సేల్ రిటైల్‌తో సరఫరా చేయబడును. ఫోన్: 77290 47122 [V- 6615]

HEALTH CARE

■పల్లా హాస్పిటల్ 7 రోడ్ సర్కిల్ నందు గైనకాలజీ విభాగంలో ఉచిత సంతానోత్పత్తి OPశిబిరం 14-05-2023 to 20-05-2023 సంతానోత్పత్తి OP ఉచితంగా మస్తాన 20% డిస్కౌంట్‌తో అన్ని స్కాన్స్ ఇన్వెస్టిగేషన్స్ సర్జరీస్ చేస్తారు. 9849040153. [C-784737]

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1325]

TOURS & TRAVELS

■ హోగేనెక్కల్, మున్నార్, అత్తిరపల్లి, గురువాయూర్,ఆదియోగిశివుడు,పొల్లాచి,కొడైకెనాల్, పళని.3.6.23తే,6రో॥,టికెట్9499/-. (ఏసి బస్సు,రూం,భోజనం).కె.వాసు.నెల్లూరు.9491340504. [NA-22098]

TRAINING

■ విక్టోరియాస్ ఫ్యాషన్ డిజైనింగ్ ఇన్‌స్టిట్యూట్ టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ నేర్పించబడును. స్త్రీలకు మాత్రమే. సెల్: 7801054610. Online Classes చెప్పబడును. [NA-5599]

WANTED

■Wanted Civil Engineer. Minimum 1 or 2 Years Experience. Further Details Contact 94402 77968. [NA-3097]

■Multi Media Expert with. Experience in Photoshop, Video Editing, Marketing Manager. MBA with 3-4 years Experience. Contact: 93989 12702. [N-1189408]

■Wanted Lady Primary Teachers for English, Hindi & Maths Subjects. Further Details Contact: 95734 82607. [N-1231423]

■Wanted Teachers to Teach 1st to 7th Class English, EVS and Hindi. Further Details Contact: 63049 52583. [NA-22000]

■Wanted Staff for to Teach Electrical Subject in our ITI College in Nellore town and Naidupeta. Qlf: B.Tech or Polytechnic. Contact: 91601 00001. [N-785316]

■Wanted Kindergarten Teachers, Primary and High School Teachers for Hindi and English. Fluency is must. Attractive Salary. Contact : 75693 58450. [N-1189474]

■Medical Transcriptionist Medical Scribe, Web Designer, Word Press Wanted, 1-2 years exp. Grad, BDS, BTEC can apply. Cell : 80748 38188. [N-785333]

■Wanted System (M/F) Operators. Qlf: Degree Freshers. No experience. Time: 9:30AM to 6:30 PM. Location: Nellore Town only. Cont: 72888 03402, 90307 43622. [NA-5612]

■Wanted Teachers to Teach Telugu, Hindi, EVS & Maths Subjects 1 to 7 Classes. salary : 12000. Further Details Contact : 63034 39646, 70952 76553. [NA-5613]

■Wanted Pre School Teachers & I to V Class Teachers. Fluency in English. School , FCI Colony, Nawab pet, Nellore. Cell : 85001 00319. [NA-10563]

■Wanted Female Telecallers for banking sector. Qlf: Inter/Degree. Salary: 10k-12k. Married women preferable. Contact : 90148 32089, 79931 92714. [NA-83]

■Wanted Lady Academic Incharge, Lady Teachers for Nursery to 6th Class (all subjects). Fluency in English must. Sal: 10k - 20k. City EM High School. 94405 73074. [NA-22088]

■Wanted Teachers KG, Classes 1-8 Hin, Eng, Sc, Phy, Bio Computers & PET. English Fluency. Slry negotiable. Sadhana School, Nlr. 81430 00001, 95334 70199. [NA-10545]

■ Wanted Qualified English Speaking Maths Teacher, 15000 Per Month. A.Y. English Medium School, Kambotlapalem, W.G.dt. AndhraPradesh. Ph. 9347658390 sendresume to ftwm_1999@yahoo.com [P- 861]

■Wanted Primary, High School Teachers for all subjects with good communication skills. for more details contact: Prathibha EM High School, Mahatma Gandhi Nagar, Nellore-4. Con:94913 39381, 63035 16823. [NA-5604]

■Wanted Experienced English & Maths Teachers for Primary, Hindi & Maths Teachers for High School, Experienced Principal & Computer Teaching Faculty with fluency in English to work at Vedayapalem. NLR-4. 99638 26419. [NA-5615]

■Required Site Supervisors all over in Nellore District. Qualification : Any Degree, Salary: 15,000 + Allowances. Address : Sri Bharath Constructions, 1st Line, Ram murthy Nagar, Beside Old SBI Office & Oppsite to Castrol Office, SPSR Nellore. Timings : 02:00PM to 06:00 PM. Land Line: 0861-3551802. [N-785329]

■Vacancies at Naj Jewellery Pvt Ltd, A unit of New Andhra Jewellery, Require M/F for Showroom Sales Executive, Junior Accountant, Computer Operator & Cashier. Salary (All Category 20-30k), Senior Accountant Salary (30k to 50k) & house keeping based on performance, PF & ESI Apply, Walk-In-Interview at 11 Am to 1 PM on 23rd May (Tue). Cont: 8885091323. [NA-3099]

■TP గూడూరులోని NUDA లేఅవుట్ నందు ప్లాట్లను మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్, ఏజెంట్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్. సెల్: 99638 33033. [NA-22059]

■ఐ వరల్డ్ సెల్‌ఫోన్ షాపు సేల్స్‌గర్ల్స్. 9000 + 6000. పార్ట్‌టైం: 5000 +3000, రిపేర్ బాయ్స్: 9000+10000, సిమ్‌కార్డ్ సేల్స్: 4500 + 9000. వాట్సప్: 93466 77777, సెల్: 93909 99991. [N-1189461]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786332]

■శాఖాహార వంటలు రుచిగా శుభ్రంగా చేయగలిగిన వంట మనిషి కావలెను. వివరాలకు సంప్రదించండి : 99895 45554. [N-785445]

■నెల్లూరు పరిసర ప్రాంతాలలో ASO, SO, SG, లేడీ గార్డ్స్ కావలెను. అర్జెంట్‌గా కావలెను. సెల్: 80083 59490, 87904 09528. [NA-5606]

■ నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కారు నడుపుటకు అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. సంప్ర: 7075332799. [HA-199]

■నెల్లూరు జగదీష్ నగర్‌లోని అక్షత హాస్పిటల్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, ల్యాబ్‌టెక్నీషియన్,ఫార్మాసిస్ట్, నర్సులు& హౌస్ కీపింగ్ సిబ్బంది కావలెను. 94904 39216. [N-1231422]

■BBR Oil Filling Station, నెల్లూరు మూలాపేట,ఇరుకళ్ళమ్మగుడి వద్ద భారత్ పెట్రోల్ బంకు నందు Full/Part టైమ్ పనికి యువతి/యువకులు, ఎయిర్ బాయ్స్ కావలెను. 98669 06803. [N-1189407]

■నెల్లూరులో మెడికల్ షాపు నందు పని చేయుటకు 3-4 సం॥ అనుభవము గల Male Persons కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించండి. సెల్: 90000 93120. [N-785331]

■లోటస్ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్, GNM, B.Sc నర్సింగ్, OT. ఆపరేషన్‌థియేటర్ స్టాఫ్, with PCI ఫార్మసీ స్టాఫ్, సర్టిఫికేట్, రిసెప్షనిస్ట్ కావలెను. 91212 82909. [N-785318]

■ప్రముఖ Motor ఇన్సూరెన్స్ కంపెనీ నందు కమీషన్ పై పని చేయుటకు ఏజెంట్లు కావలెను. ఆసక్తి కల వారు వివరాలకు సంప్రదించగలరు. సెల్: 70130 99655. [N-785448]

■5 సం॥ అనుభవమున్న లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కం అకౌంటెంట్ కావలెను. (9AM - 7PM, 20వేలు జీతం) Qlf: Degree - PG, Mega Mart, BV Nagar. Cell: 72075 96519. [NA-5616]

■హిమక్రీమ్ ఐస్‌క్రీమ్ షాపు నందు పని చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 9000/-. రూం +ఆటో చార్జీలు + భోజనం ఫ్రీ. నెల్లూరు. వివరాలకు సంప్రదించండి : 78010 34111. [NA-22118]

■I to V, VI to X సబ్జెక్ట్ టీచర్లు కావలెను. Q: B.Ed, T.T.C. స్కూల్‌లో ఉండి పని చేయుటకు డ్రైవర్లు, క్లీనర్లు, ఆయాలు కావలెను. శ్రీ బాలాజీ విద్యా మందిర్, నరుకూరు. 88858 62960. [NA-22124]

■స్టాఫ్ కావలెను: నెల్లూరు మాగుంట లేఔట్ లోని ఆహా రెస్టారెంట్‌లో పని చేయుటకు కెప్టెన్, వెయిటర్, డెలివరి బాయ్ కావలెను. సంప్ర: 85018 85078, 97009 68080. [NA-10565]

■కావలెను: డాక్యుమెంట్ రైటర్ కారుమంచి శేషయ్య ఆఫీసు నందు పని చేయుటకు అనుభవము కలిగిన ఇద్దరు బాయ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి : 93471 02232. [NA-6905]

■నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు TDP ఆఫీసు ఎదురుగా HPCL పెట్రోల్ బంకులో 24 గం॥, నైట్ డ్యూటీ చేయుటకు పంప్‌బాయ్స్ కావలెను. జీతం: 13000/-. 8919923469, 8341828889. [NA-22101]

■TATA SKY ఆఫీస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (Female/Male) కావలెను. Qualification : Any Degree. వివరాలకు సంప్రదించండి. 97044 40264. [NA-5592]

■స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌ఇండియాలైఫ్‌లో పర్మినెంట్/ కాంట్రాక్ట్ జాబ్స్. ఖాళీలు : 12. రిలేషన్ / కస్టమర్ కేర్ ఆఫీసర్స్. అర్హత : 10 + ఢ్రీ/పు. జీతం: 10k – 15k. PT/FT. 77023 20574. [NA-73]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 95501 89885. [NA-5607]

■Lady Background voice, Anchors (f) PRO, Photoshop Designers, Digital Marketing Staff (M/F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పొగతోట, నెల్లూరు. 91602 00300. [NA-10564]

■ SBI అనుబంధ సంస్థలో పని చేయుటకు రిటైర్డ్ ఎంప్లాయిస్, ప్రైవేట్ ఎంప్లాయిస్, గృహిణులు, పోస్టల్ , చిట్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ పీపుల్స్ కావలెను. జీతం: 15k - 30k. 73808 81999. [NA-22109]

■ మైపాడు బీచ్ రోడు 4వ మైలులోని RR Unicorn రెస్టారెంట్‌లో క్లీనింగ్ చేయుటకు లేడీస్/ జంట్స్ వర్కర్స్ కావలెను. టై: 7:30- 4:30, 4:30 -11:00. సెల్: 90009 21707, 90009 25717. [NA-22110]

■సేల్స్‌మెన్ (Male) కావలెను. జీతం: 12000 + ఇన్సెంటివ్స్. వివరాలకు సంప్రదించండి: LULU ఫర్నిచర్స్, సిరి మల్టిప్లెక్స్ దగ్గర, నెల్లూరు. సెల్: 89394 69894. [NA-84]

■Nellore&TPT ప్రముఖ కార్పొరేట్ సంస్థ నందు మంచి అనుభవం కలిగిన యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్ + కమీషన్ కలదు. 79979 92979, 95730 28377. [NA-10548]

■కండక్టర్లు: గరుడ సిటీ బస్ సర్వీసుకు కావలెను ఇంటర్వ్యూ: 22.3.23 ఉ॥ 11 గం. నుండి 2 గం. లోగా సింహపురి హోటల్ ప్రక్కన, నెల్లూరుకు హాజరు కాగలరు. సెల్: 99666 25898. [NA-2476]

■రెడిమేడ్స్‌షాపునందు పని చేయుటకు అనుభవం ఉన్న అకౌంటెంట్స్, క్యాషియర్స్, బిల్లింగ్ సెక్షన్‌కు లేడీస్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, వాచ్‌మెన్ కావలెను. 93986 44232, 94922 21910 [NA-22052]

■కిడ్స్ రెడిమేడ్స్ మరియు శారీ సెక్షన్ నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 97040 23331. [NA-22053]

■సేల్స్ గర్ల్స్, బిల్లింగ్ సెక్షన్‌కు హెల్పర్స్ లేడీస్ రెడిమేడ్స్ షాపు నందుకు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 95788 91510. [NA-22054]

■ప్రముఖ యూనివర్సిటీ ఆఫీసు నందు పని చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. జీ: 12k to 15k+ఇన్సెంటివ్స్. వివరాలకు సంప్రదించండి. సెల్: 90100 96000, 90300 50505. [NA-22105]

■నెల్లూరు టౌన్‌లో హోల్‌సేల్ ఏజెన్సీ నందు పని చేయుటకు లేడి స్టాఫ్ కావలెను. అర్హత : ఇంటర్ లేదా డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: 88857 99404. [NA-22103]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్ రోడ్‌లో AMR పెట్రోల్ బంకు నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువతి / యువకులు కావలెను. సంప్ర: 89852 64143, 94947 97343. [NA-5601]

■KTM బైక్ షోరూం నెల్లూరు నందు పని చేయుటకు అనుభవము కలిగిన బైక్ మైకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వివరాలకు సంప్రదించండి : 83338 33567. [NA-1564]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1166937]

■ ఎర్రచందనం సాగులో అగ్రగామి కంపెనీ నందు ఫామ్ ల్యాండ్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల స్త్రీ / పు కావలెను. అనుభవం లేని వారు కూడా సంప్ర : ✆ 83410 78779 [B-1165733]

■ లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640400073 [HA-181]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-797521]

■ నెల్లూరు టౌన్ ముత్తుకూరు రోడ్ లో ఉన్న పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. ఫోన్ : 8977729204. [WB-7662]

■కావలి, బోగోలు, అల్లూరు, దగదర్తి, కలిగిరి, జలదంకి (మం)లలో వర్క్ చేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Qlf : డిగ్రీ, బైక్ ఉండాలి. బయోడేటాను క్రిందిమెయిల్ IDకి పంపగలరు. ksreenivasulareddy76@gmail.com [N-1231399]

■మా సంస్థలో పని చేయుటకు Female Telecallers, Marketing Executives, Managers, Retired Employes వెంటనే కావలెను. Salary + Commission + Foreign Trip. Contact : 90007 31560. [NA-5594]

■మార్కెటింగ్: ఒక ప్రముఖ ఒక రెడ్ శాండిల్ ఫాం ప్రాజెక్ట్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. ప్రాజెక్ట్ ఏరియా కనిగిరి. సీనియర్స్ కి క్యాడర్ వైజ్ ప్రమోషన్స్ & ఇన్సెంటివ్స్ మంచి కెరీర్ ఉండును. PH: 7013276170. [C-1161008]

■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర॥ 9381273113, 8179714596 [G-785817]

■ప్రముఖ కంపెనీలో ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ ప్రాజెక్ట్ మార్కెటింగ్ చేయుటకు లీడర్స్ కావలెను. మంచి కమీషన్, కార్ ఫండ్, హౌస్ ఫండ్, మంచి హోదా, ఇన్సెంటివ్స్ అలవెన్సులు ఇవ్వబడును. మా ప్రాజెక్ట్స్ ప్రకాశం, నెల్లూరు జిల్లా దగ్గరలో. 8367587799 [G-78]

■ సుశీల నేత్రాలయ నెల్లూరు బ్రాంచ్ నందు పనిచేయుటకు1.నర్సులు, 2.ఆప్టోమెట్రిస్టులు 3.రిసెప్షన్ స్టాఫ్ 4.ఒటి టెక్నీషియన్ 5.PRO's 6.ఫార్మసిస్టులు 7.పారామెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్‌లు కావలెను. అర్హత కలిగిన వారు సంప్రదించగలరు. Email: suseelanetralayakurnool@gmail.com, Ph: 97018 85999, 93465 98350, Venue: 15/320, Brindavanam (Old Aravind Kidney Centre). Interview : 21-5-23 at 10 AM to 2 PM [L-798984]